నియంత్రణ- సమన్వయం

1. జంతువుల్లో హార్మోనుల ద్వారా జరిగే రసాయనిక సమన్వయం వేటి ద్వారా జరగుతుంది?

జ. వినాళ గ్రంధులు వల్ల

2. రసాయన పదార్థాల విడుదలను బట్టి గ్రంధులు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ. రెండు రకాలు. 1) నాళ సహిత గ్రంధులు 2) వినాళ గ్రంధులు

3. ఆహార నాళంతో సంబంధం ఉన్న గ్రంధులు?

జ. నాళ సహిత గ్రంధులు

4. ఆహార నాళంతో సంబంధం లేకుండా ఉండే అంతస్రావీ గ్రంధులు?

జ. వినాళ గ్రంధులు

5. వినాళ గ్రంధులు విడుదల చేసే రసాయన పదార్థాలను ఏమంటారు?

జ. హార్మోన్‌లు

6. హార్మోన్‌లు చర్య జరిపే కణజాలాన్ని లేదా అంగాన్ని ఏమంటారు?

జ. నిర్వాహక అంగం లేదా నిర్వాహక కణజాలం

7. శరీరంలో అతి ప్రధాన గ్రంధి?

జ. పీయూష గ్రంధి

8. శరీరంలోని అన్ని ఇతర అంతస్రావీ గ్రంధులు ఏ గ్రంధి ఆధీనంలో ఉంటాయి?

జ. పీయూష గ్రంధి

9. నాడీ వ్యవస్థకి, అంతస్రావీ వ్యవస్థకు మధ్య వారధిలా పనిచేసే గ్రంధి?

జ. పీయూష గ్రంధి

10. పీయూష గ్రంధి స్రవించే హార్మోన్‌లు?

జ. పెరుగుదల హార్మోను, థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ప్రొలాక్టిన్, ఫోలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోను, లూటినైజింగ్ హార్మోను, ఆక్సిటోసిన్, వాసోప్రెసిన్.

11. చిన్న తనంలో పెరుగుదల హార్మోను తక్కువగా ఉత్పత్తి అయితే వచ్చే లోపం?

జ. మరుగుజ్జుతనం

12. చిన్నతనంలో పెరుగుదల హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అయితే వచ్చే లోపం?

జ. అతి దీర్ఘకాయత్వం

3. తగినంత పరిమాణంలో వాసోప్రెసిన్ ఉత్పత్తి కాక అతి మూత్ర విసర్జన జరగడాన్నేమంటారు?

జ. డయాబిటస్ ఇన్‌సిపిడస్ (Diabetes Insipidus)

14. ప్రసవం తర్వాత స్థన గ్రంధులపై చర్య జరిపి క్షీరోత్పత్తిని ప్రోత్సహించే హార్మోన్?

జ. ప్రొలాక్టిన్ (Prolactin)

15. అండం విడుదలలో పాత్ర వహించే హార్మోన్?

జ. లూటినైజింగ్ హార్మోన్

16. ప్రసవ సమయంలో గర్భాశయ కుడ్యం సంకోచానికి తోడ్పడే హార్మోన్?

జ. ఆక్సిటాసిన్

17. స్త్రీలలో ఈస్ట్రోజన్, పురుషల్లో టెస్టోస్టిరాన్ స్రావాన్ని ప్రోత్సహించే హార్మోన్?

జ. ఫోలికిల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్

18. ప్రొజెస్టిరాన్ స్రావాన్ని ప్రోత్సహించే హార్మోన్?

జ. లూటినైజింగ్ హార్మోన్

19. మెడలో వాయు నాళానికి దగ్గరగా ఉండే గ్రంధి?

జ. అవటు గ్రంధి లేదా థైరాయిడ్ గ్రంధి

20. థైరాక్సిన్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసే గ్రంధి?

జ. అవటు గ్రంధి

21. థైరాక్సిన్ హార్మోన్ ఉత్పత్తికి అవసరమైన మూలకం?

జ. అయోడిన్

22. ఏ హార్మోన్ జీవక్రియారేటును పెంచి, శరీరంలో ఎక్కువ ఉష్ణోగ్రత ఉత్పత్తి అయ్యేటట్లు చేస్తుంది?

జ. థైరాక్సిన్

23. తగినంత థైరాక్సిన్ హార్మోన్ ఉత్పత్తి కాకపోతే, శరీరం పెరుగుదల తక్కువై పిల్లలు మానసికంగా ఎదగలేని స్థితి?

జ. క్రిటినిజమ్

24. ఆహారంలో తగినంత అయోడిన్ లేకపోవడం వల్ల కలిగే వ్యాధి?

జ. సామాన్య గాయిటర్

25. అవటు గ్రంధికి దగ్గరలో ఉండే గ్రంధులు?

జ. పార్శ్వ అవటు గ్రంధులు (Parathyroid Glaud)

26. పారా థైరాయిడ్ గ్రంధి విడుదల చేసే హార్మోన్?

జ. పేరాథార్మోను

27. రక్తం, ఎముకల్లో ఉండే కాల్షియం, ఫాస్ఫేటుల స్థాయిని నియంత్రించే హార్మోన్?

జ. Parathormone

28. పారాథార్మోను ఎక్కువగా ఉండడం వల్ల కండరాలు ఉత్తేజపడి, సంకోచ స్థితిలోనే ఉండే స్థితి?

జ. టిటాని

29. మూత్రపిండంపై ఉండే గ్రంధి?

జ. అడ్రినల్ గ్రంధి

30. అధివృక్క గ్రంధి బయటి భాగాన్ని ఏమంటారు?

జ. వల్కలం

31. అధివృక్క గ్రంధి లోపలి భాగాన్ని ఏమంటారు?

జ. దవ్వ

32. వల్కలం స్రవించే హార్మోన్లు?

జ. కార్టిసాల్, ఆల్డోస్టిరాన్

33. కార్బోహైడ్రేట్లు, ప్రొటీనులు, కొవ్వుల జీవక్రియను క్రమబద్ధం చేసే హార్మోన్?

జ. కార్టిసాల్

34. శరీరంలో నీరు, సోడియంల పునఃశోషణలో పాత్ర వహించి రక్తంలో సోడియం స్థాయిని పునరుద్ధరించే హార్మోన్?

జ. ఆల్డోస్టిరాన్

35. దవ్వ స్రవించే హార్మోన్?

జ. ఎడ్రినలిన్

36. మానసిక ఉద్రేకాలను కలుగజేసే హార్మోన్?

జ. ఎడ్రినలిన్

37. మిశ్రమ గ్రంధి?

జ. క్లోమం

38. కొంత భాగం నాళాలు,మరి కొంత భాగం అంతస్రావీ గ్రంధిగా(నాళ రహితం) ఉండే గ్రంధి?

జ. క్లోమం

39. క్లోమంలోని అంతస్స్రావీ కణాలను ఏమంటారు?

జ. లాంగర్‌హాన్స్ పుటికలు

40. లాంగర్‌హాన్స్ పుటికలు స్రవించే హార్మోన్‌లు?

జ. ఇన్సులిన్, గ్లూకగాన్

41. గ్లూకోజును, గ్లైకోజన్‌గా మార్చే హార్మోన్?

జ. Insulin

42. తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడం వల్ల రక్తంలో గ్లూకోజు స్థాయి పెరిగి అది మూత్రంతో పాటు విసర్జితమవడాన్ని ఏమంటారు?

జ. డయాబిటస్ మిల్లిటస్

43. గ్లైకోజన్‌ను గ్లూకోజుగా మార్చడంలో తోడ్పడే హార్మోన్?

జ. గ్లూకగాన్

44. రక్తంలో గ్లూకోజ్ స్థాయి ఎక్కువయినప్పుడు విడుదలయ్యే హార్మోన్?

జ. ఇన్సులిన్

45. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం తక్కువయినప్పుడు విడుదలయ్యే హార్మోన్?

జ. గ్లూకగాన్

46. ముష్కాలు స్రవించే పురుష లైంగిక హార్మోన్?

జ. టెస్టోస్టిరాన్

47. ప్రోస్టేట్ గ్రంధులు, శుక్రాశయాల అభివృద్ధికి తోడ్పడే హార్మోన్?

జ. టెస్టోస్టిరాన్

48. పురుషల్లో ద్వితీయ లైంగిక లక్షణాల అభివృద్ధిలో తోడ్పడే హార్మోన్?

జ. టెస్టోస్టిరాన్

49. టెస్టోస్టిరాన్ విడుదల కాకపోతే , పురుష లక్షణాలు అభివృద్ధి చెందని పరిస్థితి?

జ. నపుంసకత్వం

50. స్త్రీ బీజ కోశాలు స్రవించే హార్మోన్లు?

జ. ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్

51. గర్భాశయం, స్థన గ్రంధులు, పాలోపియన్ నాళాల అభివృద్ధిలో తోడ్పడే హార్మోన్?

జ. ఈస్ట్రోజన్ (Oestrogen)

52. స్త్రీలల్లో ద్వితీయ లైంగిక లక్షణాల అభివృద్ధికి తోడ్పడేది?

జ. ఈస్ట్రోజన్

53. గర్భధారణ సమయంలో గర్భాశయం పెరగడానికి, పిండ ప్రతిస్థాపనకు జరాయువు ఏర్పడడానికి తోడ్పడే హార్మోన్?

జ. ప్రొజెస్టిరాన్ (Progesterone)

54. ఏ హార్మోన్ లోపం వల్ల ఎముకలు కాల్షియంను కోల్పోయి మెత్తగా అవుతాయి?

జ. పారాథార్మోన్

55. పురుషుల్లో నపుంసకత్వానికి కారణమైన హార్మోన్?

జ. టెస్టోస్టిరాన్